కథా నిలయం
4629
శ్రీకాకుళం

# పరిష్కారం

ఇప్పుడది పేరుకు మాత్రమే అగ్రహారం! పట్టుమని పది బ్రాహ్మణ కుటుంబాలైనా లేవు. ఆ వున్న వారిలో శాస్త్రిగారొకరు.

ఆ గ్రామాన్నే అంటిపెట్టుకుని జీవిస్తున్నారింకా!

తాతల తండ్రుల పాండిత్యం శాస్త్రిగారికి అబ్బక పోవటం వల్ల కేవలం న్యాయవాద వృత్తికే ఆయన బ్రతుకు అంకితమైంది.

ఉదయాన్నే సంధ్య వార్చుకుని, శుభ్రమైన అంగ వస్త్రం ధరించి వంటి నిండా వీబూది రేఖలు పెట్టుకొని, తోమిన ఇత్తడి చెంబు చేతబట్టుకొని ఊళ్ళోకి వెళ్ళటం నలుగురూ ఇచ్చే ఉపాదానం స్వీకరించి మిట్ట మధ్యాహ్నం వేళకు ఇల్లు చేరుకోవటం... ఇదీ దైనందిన చర్య!

సంపాదన లేకపోయినా సంతానానికేమీ కొదవలేదు.

అరడజను మంది ఆడపిల్లలు.... ఆఖరున ఒక్క మగ నలుసు!

రోజులు గడిచేకొద్దీ శాస్త్రిగారు తెచ్చే చెంబుడు బియ్యంతో ఇల్లు గడవటం కష్టమన్పిస్తోంది.

శాస్త్రిగారి అనుమతితో ఇల్లాలు పార్వతమ్మ కూడా కరణం గారింట్లో వంటపనికి కుదరటం తప్పనిసరైంది.

ఆ ఊరి పెద్దల సహాయ సంపత్తితో ఎలాగో ఇద్దరి పెళ్ళిళ్ళు చెయ్యగలిగేడు.

మనసులో ఇష్టమున్నా లేకపోయినా ఇల్లు గడపటం కోసం తిలాదానాలు గ్రహించడం... చివరికి శవవాహకుడిగా కూడా వెళ్ళాల్సి రావటం శాస్త్రిగారి దురదృష్టం!

ఎన్ని రకాలుగా అవస్థలు పడుతున్నా ఇంటిల్లిపాదికీ రెండు పూటలూ తిండి అమరటం లేదు.

ఒక్కొక్క రోజున పిల్లలకు మాత్రం పెట్టి భార్యా భర్తలిరువురూ గ్లాసెడు మంచి తీర్థంతో తృప్తిపడుతూంటారు.

మూడవ పిల్ల రజస్వలై ఏడాది నిండింది. నాలుగో అమ్మాయి ఈరోజో రేపోగా వుంది. తర్వాత పిల్ల కుంటిది! పసితనంలోనే పోలియో వ్యాధి సోకటంతో రెండు కాళ్ళూ

చచ్చుబడ్డాయ్. ఆపిల్ల బల్లిలా దేక్కుంటూ ఇంట్లో తిరుగుతూ వుంటే శాస్త్రిగారి కడుపు తరుక్కుపోతుంది. ఆరోపిల్లకి ఎప్పుడూ రోగాలే!

మగపిల్లవాడే శాస్త్రిగారికి ఆశాకిరణం.

నెలలు నిండక ముందే పుట్టటంతో అసలు బ్రతుకుతాడో లేదోని భయపడ్డాడు. కానీ... దేవుడిచ్చిన ఆయుర్దాయం గట్టిదవటంతో బ్రతికి బట్టకట్టేడు.

బక్కచిక్కిన శరీరం! వెన్నుకు అతుక్కుపోయి కన్పించే పొట్ట... గుంటలుపడ్డ కళ్ళు.... మెడలో యజ్ఞోపవీతం! ఇదీ శాస్త్రిగారి అవతారం!

శరీరంలో సత్తువ లేకపోయినా... వంట్లో శక్తి వుడుగుతున్నా కష్టపడాల్సి రావటం దురదృష్టం!

రోజు రోజుకీ బరువులు బాధ్యతలు ఎక్కువవుతున్నయ్.

ఆ రోజు ...

ఓ బ్రాహ్మణ శవాన్ని మోసి పన్నెండు గంటలప్పుడు ఎర్రటి ఎండలో ఆపసోపాలు పడుతూ ఇల్లు చేరుకున్నాడు శాస్త్రిగారు.

బావి దగ్గర తలారా స్నానంచేసి వస్తూన్న శాస్త్రిగారిని నీరసం ఆవహించటంతో పక్కనే వున్న నులక మంచం మీద వాలిపోయాడు.

చచ్చుబడ్డయ్. ఆపిల్ల బల్లిలా దేక్కుంటూ ఇంట్లో తిరుగుతూ వుంటే శాస్త్రిగారి కడుపు తరుక్కుపోతుంది. ఆరోపిల్లకి ఎప్పుడూ రోగాలే!

మగపిల్లవాడే శాస్త్రిగారికి ఆశాకిరణం.

నెలలు నిండక ముందే పుట్టటంతో అసలు బ్రతుకుతాడో లేదోని భయపడ్డాడు. కానీ... దేవుడిచ్చిన ఆయుర్దాయం గట్టిదవటంతో బ్రతికి బట్టకట్టేడు.

బక్కచిక్కిన శరీరం! వెన్నుకు అతుక్కుపోయి కన్పించే పొట్ట... గుంటలుపడ్డ కళ్ళు.... మెడలో యజ్ఞోపవీతం! ఇదీ శాస్త్రిగారి అవతారం!

శరీరంలో సత్తువ లేకపోయినా... వంట్లో శక్తి వుడుగుతున్నా కష్టపడాల్సి రావటం దురదృష్టం!

రోజు రోజుకీ బరువులు బాధ్యతలు ఎక్కువవుతున్నయ్.

ఆ రోజు ...

ఓ బ్రాహ్మణ శవాన్ని మోసి పన్నెండు గంటలప్పుడు ఎర్రటి ఎండలో ఆపసోపాలు పడుతూ ఇల్లు చేరుకున్నాడు శాస్త్రిగారు.

బావి దగ్గర తలారా స్నానంచేసి వస్తూన్న శాస్త్రిగారిని నీరసం ఆవహించటంతో పక్కనే వున్న నులక మంచం మీద వాలిపోయాడు.

"నాన్నా!.... అలావున్నావేం?....." మూడవ కుమార్తె పలుకరించింది.

"గుండెలో నొప్పిగా వుంది తల్లీ.... కళ్ళు మూతలు పడుతున్నాయ్. కాసిని మంచి తీర్థం తీసుకురా" తడి ఆరిపోయిన కంఠంతో మూలిగారు.

జానకి మంచినీళ్ళ గ్లాసుతో వచ్చే సరికి శాస్త్రిగారి ఆఖరి శ్వాస అనంత వాయువుల్లో లీనమైంది.

తండ్రిని చేత్తో కుదిపింది జానకి.

ఎంతకూ పలక్కపోవటంతో కంగారు పడుతూ తల్లి కోసం కరణం గారింటికి పరుగెత్తింది.

పడుతూ లేస్తూ పార్వతమ్మ ఇల్లు చేరుకునేసరికి ఆమెకు ఏడుపే మిగిలింది!

ఇరుగు పొరుగు చుట్టూ మూగేరు.

తరువాత జరుగ వలసిన ఏర్పాట్ల కోసం అక్కడి వారంతా తలావక చెయ్యి వేశారు.

* * * *

భర్త పోయాక ఇక ఆ గ్రామంలో వుండాలన్పించ లేదు పార్వతమ్మకు.

పిల్లలను వెంట పెట్టుకొని గుంటూరు చేరుకుంది.

బయల్దేర బోయే ముందు ఇన్నేళ్లుగా తనింట చాకిరి

చేసిన దానికి ప్రతిఫలంగా ఓ వందరూపాయల రొఖ్ఖం పాతిక శేర్ల బియ్యం... పప్పూ ఉప్పూ ఇచ్చి పార్వతమ్మ సంసారాన్ని కన్నీళ్ళతో సాగనంపేరు కరణంగారు.

గుంటూరులో వుంటున్న వేలు విడిచిన మేనమామ గారింటికొచ్చి చేరింది పార్వతమ్మ.

కథంతా విన్న ప్లీడరు గుమస్తా రామానుజం పార్వతమ్మ పరిస్థితికి జాలిపడ్డాడు. ఓదార్చాడు. ధైర్యం చెప్పేడు.

నాలుగు రోజులు గడిచేక "చూడు మామయ్యా! నీ సంసారం నీకుంది. అసలేగడ్డు రోజులు" నీకున్న ఇబ్బందులు కాకుండా మేమంతా కూడా నీ ఇంట్లో తినటం బాగాలేదు. నా మాటవిని మీ ప్లీడరు గారింట్లో వంటపనికి నన్ను కుదుర్చు! కలోగంజో నాబాధ నేను పడతాను ఏమంటావ్" అడిగింది.

పార్వతమ్మ అభ్యర్థనను కాదన్లేక పోయాడు రామానుజం మనసులో ఇష్టం లేక పోయినా.

పార్వతమ్మ దుస్థితివిన్న ప్లీడరుగారు కరిగిపోయారు నెలకు వందరూపాయల జీతంతో వెంటనే పనిలో చేరమన్నాడు.

*　　　*　　　*　　　*

"పార్వతమ్మ! పిల్లవాడు ఈ సంవత్సరం టెన్తులోకొచ్చాడు. శ్రద్ధగా చదవమని చెప్తూ వాడికి ఇంటి పనులు

పురమాయించ బోకు" ధోవతీ అంచుమెలి బెట్టి చెవిలో దోపుకుని తిప్పుతూ అన్నాడు. రామానుజం.

"రాత్రింబగళ్లు చేతిలో పుస్తకం విడవకుండా చదువు తూనే వున్నాడు. వాడికి కడుపునిండా తిండి అయినా పెట్ట లేక పోతున్నాను" బాధతో బదులు పలికింది పార్వతమ్మ.

"నువ్వు విచారపడకు! నీకు అభ్యంతరం లేక పోతే వాడూ ఇష్టపడితే... మనకు తెల్సిన నాలుగు ఇళ్ళలో వాడికి వారాలు కుదురుస్తాను..."

అప్పుడే వీధిలోంచి ఇంట్లో కొస్తున్న కూతురిని చూస్తూ "ఏమన్నారే... విస్తళ్ళు బాగున్నాయన్నారా?" అడిగింది పార్వతమ్మ.

రెండు రూపాయల నోటు కొంత చిల్లరా తల్లిచేతికి అందించింది జానకి.

డబ్బు కొంగున ముడివేసుకుంటున్న పార్వతమ్మని చూచి నిట్టూర్చాడు రామానుజం.

"రేపు ఆదివారం నాటికి ఓ యాభై అప్పడాలు... ఓ శేరు మినప్పప్పుతో గుమ్మడికాయ వడియాలు చేసి తెచ్చి పెట్టమన్నారు ఎదురింటి కామాక్షమ్మగారు..." తల్లి పక్కగా నేల మీాద కూర్చుంటూ చెప్పింది జానకి.

నాలుగోపిల్ల వనజ చేస్తున్న పని ఆపేసి "అమ్మా

ఇంక పిండి లేదే... అప్పడాలు సరిగ్గా నలభై అయినయ్ తల్లితో అంది.

అంతా చూస్తున్న రామానుజం చొక్కా జేబులోకి చెయ్యి పోనిచ్చి రెండు పది రూపాయల నోట్లు బైటికి తీసి పార్వతమ్మకు అందించి "పార్వతమ్మా ఇది నీ దగ్గరుంచి అవసరాలకు వాడు..." అన్నాడు.

"ఇప్పటికే నీకెంతో ఋణపడ్డాం..."

"ఇది ఋణ పడ్డం కాదమ్మా! అప్పు! కేవలం అప్పుగానే నావద్ద తీసుకో! నీ దగ్గరున్నప్పుడు తిరిగి ఇచ్చేయ్ ఏం...?" ఎంతకీ ఆమె తీసుకోక పోవటంతో పక్కనే వున్న జానకి చేతిలో బలవంతాన పెట్టాడు రామానుజం.

రామానుజం మంచితనానికి పార్వతమ్మ కళ్ళు చమర్చాయి.

**2**

రాత్రింబవళ్లు చదివి.... నానా అగచాట్లు పడి డిగ్రీ చేతికి తీసుకున్నాడు వాసు.

రిజల్ట్సు వచ్చిన రోజు పార్వతమ్మ పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. భర్త గనుక బ్రతికివున్నట్లయితే వాసు బి.ఏ., పాసైనందుకు "ఎంతగా పొంగిపోయే వారో" అనేసి కళ్ళొత్తుకుంది.

"వాసూ! పరీక్ష పాసయ్యావ్. చాలా సంతోషం! ఇక ఏదైనా వుద్యోగ ప్రయత్నం చెయ్" సలహా ఇచ్చింది పార్వతమ్మ.

వాసు మౌనంగా వుండి పోయాడు.

" నువ్వు నాలుగు రాళ్ళు సంపాదిస్తే వనజను కూడా ఓ యింటి దాన్ని చెయ్యొచ్చు! రామానుజం మామయ్య ధర్మమా అని జానకిని ఓ అయ్య చేతిలో పెట్టగలిగాం! ఇక పోతే నీకుంటి చెల్లెలి బాధ్యత నీకు తప్పదు...."

అవును! తాను వుద్యోగం చెయ్యాలి!!

తనకోసం, కుటుంబం కోసం ఇన్నేళ్ళుగా రెక్కలు ముక్కలు చేసుకున్న తల్లిని సుఖ పెట్టాలి!!!

తనూ పరాయి ఇళ్ళలో పచ్చడి మెతుకులు తింటూ చిరిగిన బట్టలేసుకుంటూ కాలం గడిపాడు.

ఉద్యోగమేదైనా వస్తే తనకూ కడుపు నిండా తిండీ... కట్టేందుకు మంచి బట్టలూ అమరుతయ్.

ఎన్ని వుద్యోగాలకు అప్లికేషన్లు పెట్టాలో? ఎన్నెన్ని ఇంటర్వ్యూల కెళ్ళాలో?

* * * *

సంవత్సరం గడిచింది!

ఇంటర్వ్యూలకోసం ఎక్కే గడప దిగే గడపా!

వాసులో దిగులు చోటుచేసుకోనారంభించింది.

తన ఫ్రెండ్ రాంబాబు కండెక్టరుద్యోగం చేస్తున్నారు భక్తవత్సలం బేంకు లోను తీసుకుని సైకిలు రిపేరింగ్ షాపు పెట్టుకున్నాడు. గోవిందు బ్యాంకులో ప్యూనుగా చేస్తున్నాడు లైఫ్ ఇన్స్టిట్యూట్లో పార్ట్ టైం జాబ్ చేయాల్సి వచ్చింది శేఖర్ కి.

మరితనో? ఇంకా ఖాళీగానే వున్నాడు. ఏ వుద్యోగం దొరక లేదు.

ఆలోచిస్తున్న కొద్దీ విసుగుపుట్టు కొస్తోంది.

అహోరాత్రులు కష్టపడి చదివింది. ఎందుకో అర్థం కాకుండా వుంది. ఏం ప్రయోజనాన్ని ఆశించి తాను చదివినట్టు?

పోనీ మట్టి తట్టలా మోయలేడు. రిక్షా తొక్కలేడు.

మరి బ్రతికే మార్గం.

పోనీ తండ్రిలాగే పిలక పెట్టుకుని చెంబు చేత్తో పుచ్చుకుని ముష్టెత్తుతే నో? తనకు అదే చేతకాదు. ఈ రోజుల్లో ముష్టి కూడా ఎవ్వరూ వూరికే పెట్టరు.

తాను శాస్త్రిగారి అబ్బాయి! పైగా బి. ఏ., పాస య్యాడు. అయినా రెండు పూటలా కడుపునిండా ~~తొడి~~కైనా నోచుకోలేదు.

ఇలాంటి తాను ఫార్వర్డు క్లాస్?

ఎందులో తాను ఫార్వర్డు?

ఆస్థిలోనా? అంతస్తులోనా?

అధికారంలోనా? హోదాలోనా?

ఇలా ఆలోచిస్తున్న కొద్దీ తాను అట్టడుగు వర్గానికి చెందినవాడికంటే హీనంగా అవుపిస్తున్నాడు.

తాను నిమ్న జాతిలో పుట్టి వుండివుంటే ఎంత బాగుండి వుండేది!!

* * * *

పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తూ... వాపోతూ దుఃఖిస్తూ ఇంటికైనా వెళ్ళకుండా పార్కులో వున్న ఓ సిమెంటు బెంచి మీద వెల్లకిలా పడుకున్నాడు.

అలా ఎంతసేపు అక్కడ వున్నాడో అతనికే తెలీదు.

కళ్ళు తెరిచేసరికి పార్కులో దీపాలు వెలిగి వున్నాయ్.

పడుకున్నవాడల్లా లేచి కూర్చున్నాడు. కడుపులో ఆకలి! వాసుని నీరసం పూర్తిగా ఆవహించింది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయ్.

తల్లి అనారోగ్యం... అక్క పెళ్ళి, తన నిరుద్యోగం

ఇన్ని సమస్యలను పరిష్కరించే దెట్లా?

ఇంటికి వెళ్ళేటందుకు మనస్కరించక పోయినా ... మంచంలో వున్న తల్లికోసమైనా వెళ్లాలి! వెడుతూ మందు కొనుక్కెళ్లాలి!

లేచి నిల్చున్నాడు జేబు తడుముకున్నాడు.

నీరసంగా తడబడే అడుగులతో నడుస్తున్నాడు...

మెడికల్ షాప్ ముందు ఆగి మాత్రలేవో తీసుకున్నాడు.

"వాసూ!... ప్రొద్దున్ననగా వెళ్ళినవాడివి ఇప్పుడా ఇల్లు చేరుకోవటం...? డాక్టరేమన్నాడు. మందేమైనా తెచ్చావా...?" లంఖణాలతో మంచానవున్న తల్లి ఇంట్లోకి రాగానే వాసుని అడిగింది.

బదులు పలుక్కుండా నిర్వేదంగా నవ్వాడు వాసు.

తల్లి మంచం దగ్గరగా వెళ్ళి ఆప్యాయంగా ఆమె తల నిమిరాడు.

"డాక్టర్ చెప్పకుండానే మందు కొనుక్కొచ్చానమ్మా! అయితే... నీక్కాదు... నాకు!! నాకూ జబ్బు చేసిందమ్మా... ముందు నా రోగం నయం కావాలి! మందు నీకు ఎంతో అవసరమని తెలిసీ... స్వార్థంతో కూడిన ఆలోచనతో నాకు జబ్బు నయం చేసుకునేటందుకు నేను మందు కొనుక్కొచ్చుకున్నా నమ్మా... నన్ను క్షమించు..." వాసు భావురు మన్నాడు.

వాసు కంటినుండి జాలువారిన నులివెచ్చని కన్నీటి బిందువులు తల్లి నుదుటిమీద పడ్డాయ్.

పార్వతమ్మ కలవరపడ్డది! వాసు ముఖంలోకి అయోమయంగా చూచింది.

మెల్లగా నడుచుకుంటూ వెళ్ళి కుండలో మంచినీళ్ళు సత్తుగ్లాసుతో తెచ్చుకుని జేబులో మాత్రలు తీసి గొంతులో వేసుకుని గబా గబా నీళ్ళు త్రాగేడు.

మళ్ళీ తల్లిదగ్గరగా వచ్చి నిల్చుని "నా సమస్యకు పరిష్కారం చావేనమ్మా! వచ్చే జన్మలోకూడా నీవంటి వారి కడుపున పుట్టద్దని కోరుకుంటున్నాను. ఏ కులం తక్కువ వారి కడుపున పుట్టినా బ్రతుకో్క మార్గం కన్పిస్తుంది ..." మాట్లాడుతున్నవాడల్లా నేలమీద పడిపోయాడు.

వాసు శరీరం క్షణాల్లో రంగు మారి బిగుసుకుపోయింది.

[ 6-11-81 ఆదివారం వార పత్రిక ]